నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
సోమవారం,9 ఏప్రిల్ 2018 8పేజీలు




# జెఎన్‌టియుకె వి.సికి నేటితో ముగియనున్న పదవి

- ఇన్‌చార్జి బాధ్యతలు ఏవరికి అనేదానిపై మల్లాగుల్లాలు
- తుట్టె రేపిని శ్రీకృష్ణదేవరాయల వి.సి రాజీనామా?
- రామలింగరాజుకే అవకాశాలు అంటున్న వర్గాలు




ఉన్నత విద్యాసంస్థల వి.సిల నియమకాల్లోనూ చదివిన విద్యకు, అనుభవానికంటే కులాలు, రాజ కీయ పలుకుబడి, ఉన్నత స్తాయిలో చెల్లింపులకే పెద్ద పీట వేస్తున్నారనే అరోపణలు గుప్పు మంటు న్నాయి. జెఎన్‌టియుకె వి.సివిఎస్ఎస్. కుమార్ పదవి కాలం నేటి(సోమవారం)తో మూడు సంవత్సరాలు పూర్తి కావడంతో రిలీవ్ అవుతారా? కొద్ది రోజుల పాటు ఆయననే కొనసా గిస్తారా? ఇన్‌ఛార్జిగా ఎవరినైనా నియమిస్తారా? అనే దానిపై చర్చలు కొన సాగుతున్నాయి.

**కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధిః** జవహార్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ వైస్‌ఛాన్సలర్‌గా విఎస్ఎస్. కుమార్ బాధ్యతలను స్వీకరించి సోమవారంతో 3 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆయన స్తానంలో ఎవరినీ నియమిస్తారు? ఎవరికీ బాధ్యతలను అప్పగిస్తారు అనే దానిపై మల్లగుల్లాలు ప్రారంభమయ్యా

మిగతా2లో

# జెఎన్‌టియుకె వి.సికి నేటితో ముగియనున్న పదవి

మొదటిపేజి తరువాయి

యి. ఇప్పటికే ఈపదవిని ఆశిస్తూ పిఆర్‌ఓగా ఉన్న రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్. సాయిబాబు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ రామ లింగరాజులు ధరఖాస్తు చేసారు. అయితే వీరిలో మత్స్య కారవర్గానికే చెందిని ప్రొఫెసర్ రామలింగరాజుకే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది .జెఎన్‌టి యుకె యూనివర్శిటీ ఆవిర్భావించిన తర్వాత ఇప్పటి వరకూ అల్లం అప్పారావు (కాపు), తులసీరామ్‌దాసు (మత్సకారవర్గం), ప్రస్తుత వి.సి విఎస్ఎస్‌కుమార్(కమ్మ) కులాలకు చెందిన వారు వి.సిలు గా నియమితులయ్యారు. అయితే గతంలో వి.సి రేసులో ఉన్న ప్రొఫెసర్ శ్రీనివాసకుమార్ ఇప్పటికే జెఎన్‌టియుకె (అనంతపురం)కు నియమితులయ్యారు.

**శ్రీకృష్ణదేవరాయయూనివర్శిటీ రాజీనామాపై ప్రభుత్వ వర్గాల్లో చర్చః**
ఇదిలా ఉండగా శ్రీకృష్ణదేవరాయల యూనివర్శిటీ (అనంతపురం) వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలను నిర్వహించిన రాజగోపాల్ రాజీనామా చేస్తూ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడంపై చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వంలో కమ్మ సామాజికవర్గానికి చెందిన వారికే పెద్ద పీట వేస్తున్నారని, సీనియార్టీనిగానీ, నిబద్ధతను గానీ పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వంలో చర్చజరుగుతున్నట్లు తెలుస్తోంది.రాజగోపాల్ కాపు వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్ల ఈ ఆరోపణలకు ప్రాదాన్యత చేకూరింది. ఇదిలా ఉండగా శాసనసభ ఎన్నికలు కేవలం సంవత్సరం మాత్రమే ఉన్న నేపథ్యంలో కమ్మ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తే దాని ప్రభావం ఉంటుందని బావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వేరే యూనివర్శిటీ వి.సికి బాధ్యతలను అప్పగిస్తారా? లేదా ప్రస్తుత యూనివర్శిటీ వి.సి విఎస్ఎస్.కుమార్‌నే కొద్ది నెలల పాటు కొనసాగిస్తారా? లేకపోతే సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగిస్తారా? అనే దానిపై చర్చ జరుగుతుంది. దీనిపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో సోమవారం సాయంత్రానికి తెలిసే అవకాశం ఉంది.